# మూడు తరాలకూ ముచ్చట

**నిన్నటి తరమే మరచిపోయిన రచ్చబండ... నేటి తరానికి తప్పనిసరి అనిపించే క్లబ్ హౌసు... రేపటి తరానికి హద్దులు చెరిపివేసే ట్రెస్ మోడల్ స్కూలు... నాటి రేపటి తరాలకు అనుసంధానమైన అతివకు కన్వెన్షన్ హాల్! వెరసి నిన్నటి ఆప్యాయత, రేపటి ఆధునికత ఒకే చోట కొలువుండేది ఎక్కడ అని అన్వేషిస్తున్నారా? ఇదిగో మీ కోసమే 'ఎగ్జిక్యూటివ్ పార్క్' రూపుదిద్దుకుంటోంది... అంటోంది గిరిధారీ కన్‌స్ట్రక్షన్స్.**



నిన్నా మొన్నటి వరకూ ఎవరి దృష్టీ పడకుండా... నేడు హైదరాబాద్ రియల్టీకి సరికొత్త ఆకర్షణ కేంద్రంగా మారిన ప్రదేశం ఏదయ్యా అంటే అప్పా జంక్షన్ అని చెప్పాలి. ధాత్రీ నుంచి ఎస్ఎంఆర్ లాంటి హైదరాబాద్ కంపెనీలే కాదు అగర్వాల్ హౌసింగ్ నుంచి యూనిటెక్ లాంటి జాతీయ దిగ్గజాల వరకూ తమ ప్రతిష్ఠాత్మక వెంచర్లకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ (అప్పా) జంక్షన్ పరిసరాలనే ఎంచుకున్నాయి. సరిగ్గా ఇక్కడే నెలకొల్పుతోంది గిరిధారీ ఎగ్జిక్యూటివ్ పార్క్. నాటి హైటెక్ గచ్చిబౌలికి, ప్రపంచ వైమానిక పటంలోకెక్కిన శంషాబాద్ ఎయిర్‌పోర్టుకీ మధ్యలో ఉన్న పీరంచెరువు గ్రామం ఈ వెంచర్‌కు వేదిక. స్వామీనారాయణ్ గురుకులం, గ్లెండేల్ అకాడమీ, రావూస్ ట్యుటోరియల్స్, సుజాత పబ్లిక్ స్కూల్, శ్రీనిధి ఇంటర్నేషనల్ లాంటి ప్రఖ్యాత విద్యా సంస్థలు కూతవేటులోనే ఉన్నాయి. షాదన్, భాస్కర లాంటి మెడికల్ కాలేజీలు, వైద్య సంస్థలు చెంతనే ఉన్నాయి. వీకెండ్స్‌లో విహారానికి హిమాయత్‌సాగర్- ఉస్మాన్ సాగర్ జలాశయాలు, గోల్కొండ కోట, తారామతి బరాదరీ లాంటి విహార స్థలాలు ఊరిస్తుంటాయి.

| | |
|---|---|
| ప్రమోటర్ | : గిరిధారీ కన్‌స్ట్రక్షన్స్ |
| ఏరియా | : అప్పా జంక్షన్ |
| విస్తీర్ణం | : 8.50 ఎకరాలు |
| ఫ్లాట్లు | : 518 |
| బెడ్‌రూములు | : 2, 3 |
| విస్తీర్ణం | : 1250-1800 చ.అ. |
| ఓపెన్ స్పేస్ | : 67 శాతం |
| ధర | : రూ. 3,000 చ.అ. |
| పొజిషన్ | : డిసెంబరు, 2009 |

## అవకాశాలకు ఆటపట్టు



భవిష్యత్తులో అపార ఉపాధి అవకాశాలకు ఆటపట్టు కాబోతున్న ప్రదేశంలో ఎగ్జిక్యూటివ్ పార్కు రంగరించుకుంటోంది. సొంతంగా ఉండటానికే కాదు... అద్దెల రాబడిపై దృష్టితో కొనే వారికీ ఇది అనువైన ఏరియానే. పచ్చదనానికీ, జీవజలానికీ ఇక్కడ లోటు లేదు. ఔటర్ రింగు రోడ్డుకు చేరువలోనే ఉంది. పైగా, కీలకమైన శంషాబాద్, గచ్చిబౌలి ఐటీ కారిడార్‌కు సరిగ్గా మధ్యలో ఉంది ప్రాజెక్టు. కాబట్టి, ట్రాన్స్‌పోర్ట్ విషయంలో ఎలాంటి సమస్యలు ఉండే అవకాశం లేదు. ఎగ్జిక్యూటివ్ పార్కుతో మా బ్రాండ్ ఇమేజ్ కూడా పెరిగింది. మంచి ఆదరణ లభిస్తోంది. బుకింగ్ ప్రారంభించిన వెంటనే మొదటి దశలోని ఫ్లాట్లన్నీ అమ్ముడయిపోవటమే ఇందుకు నిదర్శనం. అదే ఉత్సాహంతో ఇప్పుడు మేము రెండో ఫేజ్ బుకింగ్ ప్రారంభించాం. మొత్తంమీద ఇక్కడ రెండు వేల ఫ్లాట్లు నిర్మించాలన్నది మా లక్ష్యం

- కె.ఇంద్రసేనా రెడ్డి, మేనేజింగ్ పార్ట్నర్-గిరిధారీ కన్‌స్ట్రక్షన్స్.

### ఫ్లాటా... అది కాదు...

ఎగ్జిక్యూటివ్ పార్కును ఎనిమిదిన్నర ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఒక్కోటీ ఏడంతస్తులు ఉన్న పది బ్లాకుల్లో మొత్తం 518 ఫ్లాట్లు సిద్ధమవుతున్నాయి. చిన్న కుటుంబాలు డబుల్ బెడ్‌రూము, పెద్ద కుటుంబాలు 1,800 చదరపు అడుగుల ట్రిబుల్ బెడ్‌రూము ఎంచుకోవచ్చు. అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నా ఇండిపెండెంట్ హౌసు అనుభూతినిచ్చేందుకు, ధారాళంగా గాలీ వెలుతురు వచ్చేందుకు వీలుగా ఫ్లాటుకీ ఫ్లాటుకీ మధ్య పది అడుగుల ఖాళీ ఉంటుంది.

అంతే కాదు, మీకూ పచ్చదనానికీ మధ్య కాంక్రీటు తెర అడ్డురాకుండా బ్లాకుకీ బ్లాకుకీ మధ్య 28 అడుగుల ఖాళీ వదిలిపెడుతున్నారు. అడుగుపెడితే చాలు.. విలాసానికి కొత్త విలాసమా అన్నట్లుండేలా ప్రతి ఫ్లాటునూ నిర్మిస్తామంటోంది గిరిధారీ. వినోదానికి 21,000 చదరపు అడుగుల క్లబ్‌హౌసు, అలసటను దూరం చేసే స్విమ్మింగ్ పూల్, వ్యాయామానికి ఆధునిక జిమ్ము, జాగింగ్ ట్రాక్, ఆటలకు స్క్వాష్-టెన్నిస్ కోర్టులు, స్నూకర్ పూల్, పెద్దలకు కాలక్షేపానికి లైబ్రరీ, రోజువారీ ఒత్తిళ్ల నుంచి రిలాక్స్ కావటానికి మెడిటేషన్ హాల్, గెస్టులు వచ్చినా వసతులకు ఇబ్బందుల్లేకుండా గెస్టు రూములు... పిడుగుల్లాంటి బుడుగుల కోసం ప్రత్యేకంగా పూల్, ప్లే ఏరియా, షాపింగ్ జంజాటాలు తప్పించే సూపర్ మార్కెట్ వారాంతాల్లో ఎంజాయ్‌మెంట్‌కి రెస్టారెంట్.. లాంటి ఆధునిక సదుపాయాలకు లోటుండబోదని ఎగ్జిక్యూటివ్ పార్కు అంటోంది. భద్రతకు బరో సా ఇస్తూ 24 గంటలూ సెక్యూరిటీ ఏర్పాట్లుంటాయి. రెండు కార్లున్న కుటుంబానికి కూడా పార్కింగ్ సమస్య లేకుండా టూ లెవెల్ పార్కింగ్ కల్పిస్తారు.